## పలు మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

తుంగతుర్తి: సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 13: మండల పరిధిలోని బాలెంలలో ఇటీవల మృతిచెందిన కటికం నరసమ్మ, సట్టు నరసయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. నరసమ్మ, నరసయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ జడ్పీటీసీ జీడి బిక్షం, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మామిడి తిరుమల్, చౌగోని సంతోశ్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు చనగాని అంజమ్మ భర్త మల్లయ్య ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సల్మా మస్తాన్, బొమ్మిడి అశోక్, కెక్కిరేణి నాగయ్య, మహేశ్వరి పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ దశదినకర్మకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నాగారం: మండల కేంద్రానికి చెందిన శీలోజు లక్ష్మీనారాయణ ఇటీవల మరణించగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న, చిరంజీవి, రాములు, అంజయ్య పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న తెలంగాణ పద్మశాలీ సంఘం నాయకులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 13: దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చిరస్మరణీయమని తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మిట్టకోల సతీశ్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో గల ఫ్లై ఓవర్ అండర్ పాస్ చివరలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు నెలల్లో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు. సంఘం నాయకులు కడారి శ్రీనివాస్, వీరయ్య, గంజి శ్రీనివాస్, ఏలె ప్రభాకర్, పరకాల శ్రీనివాస్, కేతం వెంకటేశ్, దేవరశెట్టి రమణ, గుర్రం నగేశ్, చందా హేమలత, మిట్టకోల ఉపేందర్, రవి, రెబ్బ రాము, రాజశేఖర్, వెంకటనారాయణ, సతీశ్, శ్రీనివాస్, ఉపేందర్, సంపత్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

● ఎస్ఐ రవీందర్

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నేరేడుచర్ల, డిసెంబర్ 13: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ రవీందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో చేపట్టిన వాహనాల తనిఖీని పర్యవేక్షించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రధాన వీధుల్లో తోపుడు బండ్లు, వీధి వ్యాపారులు రహదారులను ఆక్రమించకుండా వ్యాపారాలు చేసుకోవాలని, ఆర్టీసీ బస్సులు, ఆటోలు కేటాయించిన స్థలంలో నిలపాలని సూచించారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అన్ని పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని, లేనిపక్షంలో జరిమానాలు విధించి కోర్టుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**హెచ్చరిక ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా దిగువ షెడ్యూలు నివాస గృహములో నా క్షయింటు బాషబోయిన శిల్పి, ఆమె బద్దరు మైనరు కూతుర్లు బాషబోయిన అక్షర (15సం॥లు), మరియు బాషబోయిన అక్షిత (10 సం॥లు)లు చాలా సం॥ముల నుండి నివసించుచున్నారు. నా క్షయింటు మామ బాషబోయిన సత్యనారాయణ మరియు అత్త బాషబోయిన చిన్నాపతి చాలా సం॥ల నుండి యర్రవరం గ్రామములో నివసించుచున్నారు. నా క్షయింటు భర్త బాషబోయిన సురేష్, సుమారు 1 1/2 సం॥ల క్రితం నా క్షయింటును విపరీతముగా దెబ్బలు కొట్టి, చిత్రహింసలకు గురిచేసి షెడ్యులు నివాస గృహము నుండి వెళ్లిపోయి అతను కూడా యర్రవరం గ్రామములో నా క్షయింటు మామ, అత్తలతో కలిసి ఉంటున్నాడు. వారందరు నా క్షయింటు మంచి చెడులను గాని, మైనరు కూతుర్ల మంచి చెడులను గాని పట్టించుకోవడం లేదు. నా క్షయింటు మామ మరియు భర్త గత కొంతకాలము నుండి నా క్షయింటు నివసించుచున్న దిగువ షెడ్యూలు ఇంటిని చట్టవిరుద్ధముగా ఇతరులకు అమ్మటానికి ప్రయత్నములు చేస్తున్నట్లు తెలిసినది. ఈ మధ్య కొంత మంది వ్యక్తులు నా క్షయింట్లు నివసించుచున్న దిగువ షెడ్యూలు ఇంటి పరిసరాలకువచ్చి చూసి పోతున్నారని నా క్షయింట్లకు తెలిసినది. దిగువ షెడ్యూలు ఇంటిని అమ్మటకు నా క్షయింటు మామ బాషబోయిన సత్యనారాయణకు గాని మరియు భర్త బాషబోయిన సురేష్‌కు గాని ఎలాంటి హక్కులు, అధికారములు లేవు. నా క్షయింట్లకు సప్తగిరిగించాలని మరియు వారిని సదరు ఇంటి నుండి దౌర్జన్యముగా వెళ్లగొట్టాలని నా క్షయింటు మామ మరియు భర్త కుమ్మక్కు అయి తప్పుడు రిజిస్ట్రర్డు డస్తావేజులు సృష్టించుటకు ప్రయత్నిస్తున్నారు. షెడ్యూలు ఇంటిపై నా క్షయింట్లకు అధికారములు, హక్కులు ఉన్నవి. నా క్షయింట్లకు తెలియకుండా షెడ్యూలు ఇంటిని ఎవరైనను కొనుగోలు చేసినచో వారికి ఎలాంటి హక్కులు సంక్రమించవు. కావున నా క్షయింటు మామ మరియు భర్త చేస్తే మాయమాటలను నమ్మవద్దని మరియు షెడ్యూలు ఇంటిని గురించి ఎలాంటి రిజిస్ట్రర్ డస్తావేజును వ్రాయించుకోవద్దని సమస్త ప్రజలను హెచ్చరించునైనది. ఈ ప్రకటన తర్వాత కూడా ఎవరైనగూ రిజిస్ట్రేషన్ చేయించుకున్నచో ఆ తరువాత జరుగు పరిణామములకు, కష్టనష్టములకు వారే బాధ్యత వహించవలసి వుంటుంది. షెడ్యూలు ఇంటి నుండి నా క్షయింట్లను ఖాళీ చేయించుటకు ఎవరికైనను ఎలాంటి హక్కులు, అధికారములు లేవు. షెడ్యూలు ఇల్లు సమిష్టి కుటుంబ ఆస్తి కనుక నా క్షయింట్లకు తెలియకుండా, వారి సమ్మతి లేకుండా అమ్మటం చట్టవిరుద్ధము. కావున తెలుపు.

**షెడ్యూలు**

సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం, కోదాడ రెవిన్యూ సర్వే నెం.493లో మరియు కోదాడ పట్టణ మున్సిపాలిటీ బ్లాకు నెం.4లోని ప్లాటు నెం.13 దాబాలా ఖాళీ స్థలము 73 చ.గజములలో నిర్మాణం గావించబడియున్న శివసాయి నగర్ ప్రాంతంలో ఉన్న ఇంటి నెం.4-1/2/బి గల నివాస గృహము.
దీనికి హద్దులు: తూర్పు: మోకా రాంబాబు గారి ఇల్లు (ప్రస్తుతము)
పడమర: జక్కి రవీంద్ర బాబు గారి ఇల్లు (ప్రస్తుతము)
ఉత్తరము: 24 ఫీట్ రోడ్డు, దక్షిణము: వేనేపల్లి చందర్‌రావు గారి ఇల్లు.

సం/- వై.సుధాకర్‌రెడ్డి,
బి.కాం.యల్.యల్.బి
అడ్వకేట్
ఇంటి నెం.3-217/1/ఎ, నయానగర్,
కోదాడ, సూర్యాపేట జిల్లా,
సెల్ నెం.9912216122
కోదాడ
తేది:13-12-2024

## 'దళిత బంధు నిధులను విడుదల చేయాలి'

నేరేడుచర్ల, డిసెంబర్ 13: రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు తక్షణమే దళిత బంధు నిధులను విడుదల చేయాలని దళిత బంధు సాధన సమితి నాయకుడు పల్లెపంగ నాగరాజు కోరారు. శుక్రవారం మండల కేంద్రం నేరేడుచర్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి విడతలో కొందరికి దళితబంధు నిధులు అందించిందని తెలిపారు. రెండో విడత లబ్ధిదారులను ఎంపిక చేసి నిధులు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ రావడంతో పథకం ఆగిపోయిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని తిరిగి కొనసాగించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు లకుమళ్ల రవీందర్, నందిపాటి గురవయ్య, ఇంజమూరి రాములు, లంకెపల్లి నాగార్జున, ఇంజమూరి రాజేశ్, మిడతపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**HOUSE FOR SALE**
House for Sale: Plot No.24. 3 ceters and 1BHK (200) Yards Sai vishwanath colony, Miryalaguda Road, Nalgonda, Contact No.8897054969.

**WANTED**
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్గొండ.
నల్గొండ : 9182777626 | నల్గొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | కోదాడ : 9182777630 | భువనగిరి : 9182777636 | యాదగిరిగుట్ట : 9182777636

# మెప్మా ఆర్పీల సమస్యలను పరిష్కరించాలి

● సంఘం జిల్లా అధ్యక్షురాలు రాణి

కోదాడ పట్టణ పోలీసుల అదుపులో మెప్మా ఆర్పీలు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 13: జిల్లాలోని మున్సిపాలిటీల్లో పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ల(ఆర్పీ)కు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మెప్మా రిసోర్స్ పర్సన్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నపర్తి రాణి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్పీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హైదరాబాద్‌లో శుక్రవారం నిరసనకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్పీలు తరలివెళ్లకుండా జిల్లావ్యాప్తంగా పోలీసులు తెల్లవారుజామునే ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్లేషన్లకు తరలించారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాణి మాట్లాడుతూ.. ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. అలాగే హెల్త్‌కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోలా మంగ, పద్మావతి తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల: మండలంలో పలువురు ఆర్పీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల హామీలను నెరవేర్చాలన్నారు.

నేరేడుచర్లలో..

కోదాడ రూరల్: కోదాడలో మెప్మా ఆర్పీలను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య విరుద్ధమని సీఐటీయూ జిల్లా కోశాధికారి కొమరగిరి వెంకటనారాయణ అన్నారు. అరెస్టయిన ఆర్పీలతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరిలో మెప్మా రిసోర్స్ పర్సన్స్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

## అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తాం

● మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

చింతలపాలెం, డిసెంబర్ 13: నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేస్తామని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రోడ్ల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చింతలపాలెం నుంచి రేవూరు, రేవూరు నుంచి రామాపురం రోడ్డు విస్తరణ పనులకు రూ.20 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, కోదాడ ఆర్డీఓ, ఆర్అండ్‌బీ అధికారులు, తాసీల్దార్ సురేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

నూతనకల్, డిసెంబర్ 13: రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం తుంగతుర్తిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, సీఈఓ వెంకన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలిగించొద్దు'

గొట్టిపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఆర్‌డీఓ, డీపీఓ

తుంగతుర్తి, డిసెంబర్ 13: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డీఆర్‌డీఓ ఆంజనేయులు, డీపీఓ రత్తయ్య ఐకేపీ నిర్వాహకులను హెచ్చరించారు. శుక్రవారం గొట్టిపర్తి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు నిలిచిపోవడంతో వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును అధికారులకు తెలిపారు. నిర్వాహకులు ధాన్యం తూకంలో బస్తాకు రూ.5 చొప్పున వసూలు చేశారని రైతులు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రైతుల నుంచి వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇప్పించారు. కొనుగోలు కేంద్రంలో సీసీ కెమెరాలు, నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తాసీల్దార్ దయానందం తదితరులు పాల్గొన్నారు.

## 'వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

పెన్‌పహాడ్, డిసెంబర్ 13: వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ ఈఓ భూతరాజు శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ పూజ కోరారు. మండలంలోని నాగులపాటి అన్నారం పల్లె దవాఖానలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో 15 మంది క్షయ అనుమానితులను గుర్తించినట్లు తెలిపారు. టీబీ బాధితులు 18 నెలల పాటు చికిత్స పొందాలని తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ భూతరాజు సైదులు, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హెల్త్ అసిస్టెంట్లు మధు, సుభద్ర, ఆశ కార్యకర్తలు కవిత, సుజాత, రజిత, జ్యోతి, పార్వతమ్మ పాల్గొన్నారు.

## 'కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల వేతనాలు పెంచాలి'

నిరసన తెలుపుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

మద్దిరాల, డిసెంబర్ 13: కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల వేతనం రూ.26 వేలకు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ వర్కర్స్ అసోసియేషన్(ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లతో కలిసి నిరసన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా నేటికీ కేజీబీవీ వర్కర్ల వేతనాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు నాగెల్లి రాంనర్సయ్య, మండల నాయకులు ఉమ, మంజుల, భవాని, సుజాత పాల్గొన్నారు.

## విత్తన శుద్ధితో రైతులకు మేలు

● అగ్రికల్చర్ విద్యార్థినులు

గరిడేపల్లి, డిసెంబర్ 13: వరి సాగులో విత్తన శుద్ధి చాలా అవసరమని, కెమికల్స్ వాడకుండా ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటివాటితో విత్తన శుద్ధి చేయడం మేలని మల్లారెడ్డి విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ విద్యార్థినులు తెలిపారు. విద్యార్థుల గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గడ్డిపల్లి కేవీకే ఆధ్వర్యంలో విత్తన శుద్ధిపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు గీతిక, వర్ధిని, నందిని, లావణ్య, హిరణ్మయి, హరిణి, రైతులు కృష్ణయ్య, స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపురంలో 16 నుంచి కబడ్డీ పోటీలు

మఠంపల్లి, డిసెంబర్ 13: క్రిస్మస్ క్రీడా మహోత్సవంలో భాగంగా మఠంపల్లి మండల పరిధిలోని అల్లీపురం గ్రామంలో స్థానిక ఇస్మాయిల్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి 19 వరకు హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల స్థాయి కబడ్డీ పోటీలను జరపనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.15,016, ద్వితీయ బహుమతిగా రూ.13,016, తృతీయ బహుమతిగా రూ.11,016, 4వ బహుమతిగా రూ.9,016, 5వ బహుమతిగా రూ.8,016 అందించడంతో పాటు బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్‌లకు ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## వ్యక్తి ఆత్మహత్య

హుజూర్‌నగర్, డిసెంబర్ 13: హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఇందిరాల నాగరాజు (37) అనే వ్యక్తి శుక్రవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదం

● ఇద్దరికి గాయాలు

నేరేడుచర్ల, డిసెంబర్ 13: పట్టణంలోని ఓ రైస్ మిల్లులో వెల్డింగ్ పనులు చేపడుతుండగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. జాన్‌పహాడ్ రోడ్డులోని రాఘవేంద్ర రైస్ మిల్లును లీజ్‌కు తీసుకున్న గుత్తేదారుడు శుక్రవారం మరమ్మతు పనులు చేపట్టాడు. ఐరన్ పైపులకు వెల్డింగ్ చేస్తుండగా నిప్పురవ్వలు గోపిచంద్, నాగలక్ష్మీరా అనే వ్యక్తులపై పడి కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే వారిని చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా దవాఖానకు తరలించారు.

## హెచ్‌సీఏ అండర్-14 జట్టుకు ఎంపిక



అభిలేశ్ యాదవ్

తుంగతుర్తి, డిసెంబర్ 13: మండల కేంద్రానికి చెందిన వీరబోయిన మధుయాదవ్ కుమారుడు అభిలేశ్ యాదవ్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్-14 జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవల నల్లగొండలో నిర్వహించిన అండర్-14 క్రికెట్ పోటీల్లో ప్రతిభ చూపిన అభిలేశ్, హెచ్‌సీఏ జట్టుకు ఎంపికవడంపై నల్లగొండ హెచ్‌సీఏ సెక్రటరీ శాఖిరా అమీన్, కోచ్ శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

## 'మెప్మా ఆర్పీల అరెస్ట్‌ను ఖండిస్తున్నాం'

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 13: ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా ప్రజలకు లేదా అని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌కు వెళ్తున్న మెప్మా ఆర్పీలను అరెస్ట్ చేయడాన్ని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. ఆర్పీలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత గ్యాస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు హామీలను అమలు చేయడం లేదని అన్నారు. సమస్యలపై ప్రశ్నించేందుకు వెళ్తున్న ఆర్పీలను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఆర్పీలకు గత 6 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి నెలకు ఇచ్చే రూ. 6 వేలకు క్వింటా బియ్యం కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెప్మా ఆర్పీలపై నిర్బంధం కొనసాగుతుందని అన్నారు.

## రైతులను ప్రోత్సహించడం అభినందనీయం

● జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

లక్కీ డ్రా విజేతలకు బహుమతులను అందజేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

కోదాడ టౌన్, డిసెంబర్ 13: రైతుల కష్టాన్ని గుర్తిస్తూ, వారిని ప్రోత్సహించి బహుమతులను అందజేయడం అభినందనీయమని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. కోరమండల్ ఫెర్టిలైజర్స్ (గ్రోమోర్) సంస్థ రైతు సంబురాల పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లక్కీ డ్రాలో జిల్లాకు చెందిన విజేతలకు శుక్రవారం కోదాడలో జిల్లా వ్యవసాయాధికారి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా సమయంలో అన్ని పనులు ఆగిపోయినా దేశానికి అన్నం పెట్టిన ఘనత రైతులదే అన్నారు. కాగా, డ్రాలో చిలుకూరుకు చెందిన రైతు మక్బూల్ పాషాకు ట్రాక్టర్ రాగా, పెన్‌పహాడ్ మండలం అనంతరం గ్రామానికి చెందిన రైతు రవికుమార్ బుల్లెట్ బైక్‌ను పొందారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ జీవీ.సుబ్బారెడ్డి, డీజీఎం వెంకటేశ్వర్లు, ఏడీఏ ఎల్లయ్య, ఏఓ రజని, సీనియర్ మేనేజర్ ప్రసాద్, తిరుమల రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

పాదయాత్ర చేస్తున్న సీపీఎం నాయకులు

మోతె, డిసెంబర్ 13: మండలంలోని రావిపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎస్ఎంకే ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రావిపహాడ్, కూడలి, సర్వారం గ్రామాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు నాయకత్వంలో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్యాక్టరీతో చుట్టుపక్కల గ్రామాలైన శెట్టిగూడెం, సర్వారం, కూడలి, కోటపహాడ్, అప్పన్నగూడెం, బురకచర్లతో పాటు అనేక తండాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాసాని కిశోర్, బోయిళ్ల నవీన్, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాం, నాగం మల్లయ్య, జంపాల స్వరాజ్యం, దోసపాటి శ్రీను, గుగులోతు కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● సీఐటీయూ నాయకుడు షేక్ యాకూబ్